క్లుప్తంగా

సీఎం జగన్‌కు అండగా నిలుద్దాం



బాచుపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వైపీ బాబు

గుత్తి రూరల్: రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు క్రిస్టియన్లు అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వైపీ. బాబు కోరారు. మండలంలోని బాచుపల్లిలో ఆదివారం క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో 'ఏపీకి జగనే సీఎం ఎందుకు కావాలి' అనే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని బెతస్థా ప్రార్థన మందిరం వద్ద పాస్టర్ బిషప్ వై.వాసు అనీల్‌కాంత్‌ను కలసి వచ్చే ఎన్నికల్లో గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డి, సీఎంగా జగన్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్లు జాకోబ్, సాల్మన్, అబ్రహాం, వైఎస్.బాబు, చరణ్, ప్రమోద్, బాచుపల్లి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు



విద్యార్థులను సన్మానిస్తున్న ఈఎస్ చక్రవర్తి

బుక్కరాయసముద్రం: అంకితభావంతో పని చేస్తే తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని బెంగళూరుకు చెందిన ఈఎస్ చక్రవర్తి అన్నారు. మండలంలోని రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన అధ్యాపకులు, విద్యార్థులను (అభిగ్యాన్-2024) సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కృషి పట్టుదలతో పని చేస్తే గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను అధిగమించాలంటే కష్టపడి చదవాలన్నారు. అనంతరం ఇటీవల డాక్టరేట్ డిగ్రీలు పొందిన, ఎన్‌పీటీఈఎల్ కోర్సులను బోధించిన, ఉత్తమ వక్తలుగా సర్టిఫికెట్లు పొందిన అధ్యాపకులను, క్రీడలు, గణతంత్ర దినోత్సవంలో రాణించిన విద్యార్థులను, ఎన్‌సీసీ విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బాలక్రిష్ణ, టీపీఓ డాక్టర్ రంజిత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పోగ్రాం కోఆర్డినేటర్, హెచ్అండ్ఎస్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిల్‌కుమార్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పరామర్శ



డీవీ కుమార్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: రజకాభివృద్ధి సంస్థ నాయకుడు డీవీ కుమార్‌ను ఆదివారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి పరామర్శించారు. ఇటీవల తోటలో కిందపడటంతో ఆయనకు కాలు విరిగింది. పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను ఎమ్మెల్యే పరామర్శించారు. మెరుగైన చికిత్స అందజేయాలని వైద్యులకు సూచించారు. డీవీ కుమార్‌ను పరామర్శించిన వారిలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

సమస్యలు సృష్టిస్తే చర్యలు

యల్లనూరు: శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గిరిబాబు హెచ్చరించారు. యల్లనూరులో జరిగే ఉత్సవాల్లో పోలీసు సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే స్టేషన్‌కు వచ్చి సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. మట్కా, పేకాట, మద్యం అక్రమ రవాణా తదితర సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

వైభవంగా నాగలింగేశ్వర స్వామి ఉత్సవాలు



అలంకరణలో నాగలింగేశ్వరస్వామి

బుక్కరాయసముద్రం: మండలంలోని నీలంపల్లిలో నాగలింగేశ్వర స్వామి తిరునాల ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో మూలవిరాట్‌కు ఉదయం గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, ఆలయ శుద్ధి, నవగ్రహపూజ, కలశ స్థాపన , శ్రీవారి విగ్రహ సంప్రోక్షణ ఏకవార రుద్రాబిషేకం, పుష్పాలంకరణ అర్చనలు, మహానైవేద్యం, మహా మంగళ హారతి చేపట్టారు. రాత్రి లంకా దహనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

• ఎమ్మెల్యే వైవీఆర్



పామిడిలో ప్రజలకు అభివాదం చేస్తున్న గుంతకల్లు ఎమ్మెల్యే వైవీఆర్



గుంతకల్లులో విద్యార్థిసేన నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

పామిడి: సంక్షేమ పథకాల ప్రదాన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణంలోని 20 వార్డుల వారీగా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌ది అన్నారు. మోసపూరిత హామీల టీడీపీ అధినేత చంద్రబాబు, ప్యాకేజీ దత్తపుత్రుడు పవన్, వారు జతకట్టిన కమలం పార్టీ ఎన్నికల మోసపూరిత స్వార్థ రాజకీయాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. సీఎం అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసికెళ్లి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తన విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన మీ సేవలను పార్టీ ఎన్నటికీ మరువదన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో పార్టీ విజయానికి సంబంధించిన పలు అంశాలపై ఎమ్మెల్యే దిశ-దశ నిర్దేశించారు. అంతకుముందు ఆయన పార్టీ కార్యాలయానికి నడుచుకుంటూ వెళ్తూ దారి పొడవునా ప్రజలకు అభివాదం చేశారు. ప్రజల నుంచి ఆయనకు భారీ స్పందన లభించింది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, ఎంపీపీ భోగతి మురళీ మోహన్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్. మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, పట్టణ సచివాలయాల కన్వీనర్ బీ ఆసిఫ్, నాయకులు బోయ రామచంద్ర, రజాక్, అబుసాలేహా, కే మహబూబ్ బాషా, ఈశ్వర్‌రెడ్డి, వెంకటగుప్తా, రాజు, శివ, లాలెప్ప, గోపాల్, మస్తాన్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిన విద్యార్థిసేన నాయకులు

గుంతకల్లు టౌన్: విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు అబ్దుల్‌బాసిద్‌తో పాటు 40 మంది యువకులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి విద్యార్థిసేన నాయకులకు పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలకు చేసిన మంచితో పాటు గతంలో టీడీపీ చేసిన మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో విద్యార్థిసేన జిల్లా ఉపాధ్యక్షుడు మహబూబ్‌బాషా, నాయకులు శర్మస్‌వలి, ప్రశాంత్, దాదాఖలందర్, నవీన్, మహమ్మద్, హరి, అబ్దుల్లా, బద్రీ, సుమన్‌తో పాటు 30 మంది యువకులు ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, మాజీ చైర్మన్ రామలింగప్ప, సీనియర్ నాయకులు దశరథరెడ్డి, ఎద్దుల శంకర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి బోనాలు



బూదేడులో పెద్దమ్మకు బోనాలు సమర్పిస్తున్న మహిళలు

గార్లదిన్నె: మండలంలోని బూదేడులో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్దమ్మ అమ్మవారికి డప్పు,వాయిద్యాల నడుమ భక్తి,శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా బోనాలు పండుగ చేశామన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, ప్రజలందరూ పాడి పంటలు, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరామన్నారు.



యల్లనూరు: మండల కేంద్రం లోని పాతపేటలో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో భక్తులు ఓబులేసుని స్వామి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలతోపాటు బోనాలు సమర్పించారు. పండుగను వాల్మీకి సోదరుల, గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



పెనకచెర్లలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు



జన సందోహం నడుమ ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

• ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

గార్లదిన్నె: ప్రతిఒక్కరూ వైఎస్సార్ విజయమే లక్ష్యంగా సైనికుల్లా పనిచేసి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు కోరారు. ఆదివారం మండలంలోని పెనకచెర్ల డ్యాం, పెనకచెర్ల, పి.కొత్తపల్లి, కొప్పలకొండ, కేశవాపురంలో 'మన ఊరికి మన వీరా' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలసి వీరాంజనేయులు ప్రచారం నిర్వహించారు. ముందుగా పెనకచెర్లడ్యాం ఆంజనేస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఆయా గ్రామాల ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం..

శింగనమలలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమని వీరాంజనేయులు అన్నారు. పేద ప్రజలందరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకంలో లబ్ధి జరిగిందన్నారు. జగనన్న చేసిన మేలు గుర్తించి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి నియోజక వర్గంలో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానన్నారు.

ప్రజలకు చంద్రబాబు చేసింది శూన్యం

రాష్ట్రంలో 2014 నుంచి 2019 వరకూ చంద్రబాబు పాలనలో రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యమన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎదుర్కొనే సత్తా లేక, ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకుని, మరోసారి ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ ప్రయత్నిస్తోందన్నారు. చంద్రబు ఎంత మందితో పొత్తులు పెట్టుకున్నా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన నాకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శింగనమల ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారన్నారు.ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించాల న్నారు. అనంతరం కొప్పలకొండలో రాత్రికి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు పల్లె నిద్ర చేసి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్ రెడ్డి, పాలి ఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, లలిత కళ్యాణి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పెనకచెర్ల సర్పంచు బచ్చలన్న, లూర్దు ప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ ధనుంజయ, కేశవాపురం సర్పంచు రామాంజనేయులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు 'మన ఊరికి మన వీరా' కార్యక్రమం

శింగనమల: మండలంలోని లోలూరు, ఆకులేడు, మదిరేపల్లి, రఘునాథపురం, నాగులగుడ్డం, నాగులగుడ్డం తండా గ్రామాల్లో సోమవారం 'మన ఊరికి మన వీరా' ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ చిక్కాల బాలకృష్ణ ఆదివారం తెలిపారు. ప్రచారంలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు పాల్గొంటారని, మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.



పల్లె నిద్రలో భాగంగా కొప్పలకొండ బీసీ కాలనీలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

టీడీపీ నుంచి భారీగా వైఎస్సార్‌సీపీలో చేరిక



తాడిపత్రి టౌన్ వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: మండలంలోని తిమ్మాపురం, రావి వెంకటాంపల్లి గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు టీడీపీ ని వదిలి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయా గ్రామాలకు చెందిన చాగం కేశవరెడ్డి, ఇంద్రారెడ్డి, సోమేష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, తిరుమలేశురెడ్డి ఆధ్వర్యంలో రావి వెంకటాంపల్లికి చెందిన 20 కుటుంబాలు, తిమ్మాపురం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తిమ్మాపురం గ్రామంలో పార్టీ కండవాలు కప్పి వారిని వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు శాలువాలు, పూలహారాలతో సత్కరిస్తూ ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా పెద్దారెడ్డి గెలిచినప్పటి నుంచి నియోజకవర్గ గ్రామాల్లో ఎలాంటి రాజకీయ గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణం కల్పించడంతో పాటు గ్రామాభివృధికి పాటుపడారన్నారు. అలాగే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పార్టీలో చేరామన్నారు. పార్టీలో చేరిన వారిలో బాషా, నాగార్జున, క్రిష్టా, ఓబులేసు, నాగయ్య, మోధిన్, రాఘవేంద్ర, జిలాన్, సుధాకర్, రాధిక, ఓబులమ్మ, క్రిష్ణమ్మ, ప్రమీళ, గోపాలమ్మ, నాగమ్మ, శ్రీను, కిరణ్, రామ్మోహన్, రాజేష్, తిరుపతి, రంగనాయకులు, నాగరాజు, బంకు తిరుపతి, సునితమ్మ, తులసి, రంగనాథ, లక్ష్మీదేవమ్మ, జయమ్మ, పెద్దన్నయ్య తదితరులున్నారు. అనంతరం తిమ్మాపురంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఇళ్లకు ఎమ్మెల్యే వెళ్లి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌పీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, ఆలూరు రామేశ్వరరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, నాయకులు సాయిక్రిష్ణ, రమేష్, వాసు, క్రిష్ణయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, సోము, జయరామిరెడ్డి, టోపిభాషా, సుధాకర్, కేశవరెడ్డి , కమలాకర్, శంకర్‌రెడ్డి, శ్రీను, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెద్దవడుగూరు: ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

30 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీ చేరిక

పెద్దవడుగూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టి సంక్షేమ పథకాలకు ముగ్ధులైన 30 టీడీపీ కుటుంబాలు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం ఎమ్మెల్యే జి.వెంకటాంపల్లిలో పర్యటించారు. కార్యకర్తలతో యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీడీపీ కార్యకర్తలు గోవర్ధన్‌రెడ్డి, మాజీ డీలర్ రాజశేఖర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి, ధనుంజయరెడ్డి, వడ్డే శ్రీనివాసులు, గోవింద్, సంజీవ, ఈడిగ వెంకటస్వామి, అంజన్‌రెడ్డి, దూదేకుల ఉసేన్‌పీరా, మున్నాఫ్, కుళ్లాయి, బోంపెళ మారెప్ప, కిషోర్, నాగరాజు, వెంకటనారాయణ, అంకన్న, దివాకర్, సుంకన్న, రంగస్వామి, మదాసి మహేష్, వడ్డే రాజన్న, మసిపాతల రామకృష్ణ, నారాయణప్ప పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాశంరంగస్వామియాదవ్, జెడ్పీ మాజీ సభ్యుడు చింతబరరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, కృష్టారెడ్డి, శేషారెడ్డి, రామచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, తిమ్మారెడ్డి, వెంకట్రామిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, రాము కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'మట్టల ఆదివారం'



తాడిపత్రి: చర్చి స్కూల్‌లో మట్టలతో ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



పెద్దవడుగూరు: మట్టలు పట్టుకొని ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

తాడిపత్రి అర్బన్/పామిడి: మట్టల ఆదివారాన్ని క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. తాడిపత్రి పట్టణంలోని చర్చి పాఠశాల ఆవరణలో ప్రత్యేక ప్రార్థనలనంతరం క్రైస్తవులు మట్టు పట్టుకుని ఊరేగింపుగా వెళ్లారు. ఫాదర్ డేవిడ్ అర్లప్ప, సెల్వరాజ్ తదితరులు క్రైస్తవులను ఆశీర్వదించారు. అనంతరం చర్చి చుట్టూ ప్రదక్షిణ చేశారు. అలాగే పామిడి మండలంలోని చర్చిలతో పాటు పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాస్టర్ సువర్ణ ప్రసగించారు. చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పెద్దవడుగూరు లోని ఐఎన్ఈసీ చర్చిలో క్రైస్తవులు మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ జాన్‌డేవిడ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఇమ్మానియేల్ , సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎర్రచందనం చెట్లకు నిప్పు

• రూ.20 లక్షల నష్టం

తాడిపత్రి: మండలంలోని తలారి చెరువు గ్రామంలో 100 ఎర్ర చందనం చెట్లు దహనమయ్యాయి. బాబాబాధిత రైతు కిషోర్‌రెడ్డి వివరాల మేరకు.. 2.75 ఎకరాల్లో దాదాపు రూ. 36 లక్షల వ్యయంతో 750 మొక్కలను మూడు సంవత్సరాల క్రితం నాటాడు. ఆదివారం మధ్యాహ్నం పక్క పొలానికి చెందిన బాల దస్తగిరి పాతకక్షలతో పొలం గట్టుకు ఉద్దేశ పూర్వకంగా నిప్పుపెట్టాడు. మంటలు వ్యాపించి కోషోర్‌రెడ్డి పొలంలోని వంద ఎర్రచందనం చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. రూ. 26 లక్షలు నష్టం వాటిల్లిందని రూరల్ పోలీసులకు ఆదివారం బాధిత రైతు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

తాడిపత్రి: మండలంలోని గంగాదేవిపల్లికి చెందిన సందెపాకుల నాగరాజు (23) అనే యువకుడు ఆదివారం తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల మేరకు.. ఇటీవల అతడికి వివాహం నిశ్చయమైంది. అయితే వధువుకు వయసు తక్కువగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఆ వివాహాన్ని రద్దు చేసుకున్నారు. మనస్తాపానికి గురైన అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

27 నుంచి వేంకటరమణస్వామి ఉత్సవాలు

యల్లనూరు: మండల కేంద్రంలో లక్ష్మీ వెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 5 వరకూ నిర్వహించనున్నట్లు దేవదాయ కార్యనిర్వాహణాధికారి శోభ ఆదివారం తెలిపారు. 27వ తేదీ అంకురార్పణం , ధ్వజారోహణం, 28న సింహ వాహనం , 29న శేషవాహనం, 30న హనుమంత వాహనం, 31న గరుడవాహనం, ఏప్రిల్ 1న కల్యాణోత్సవం, గజ వాహనం, 2న రథోత్సవం, 3న అశ్వ వాహనం, 4న వసంతోత్సవం, హంసవాహనం, 5వ తేదీ ఏకాంతోత్సవం నిర్వహిస్తామన్నారు. రోజూ ప్రత్యేక పూజలతో పాటు, వాహనంపై వేంకటరమణుడు కొలువుదీరుతారన్నారు.

క్షయ వ్యాధి పూర్తిగా నయం చేసుకోవచ్చు



గార్లదిన్నెలో క్షయవ్యాధి నిర్మూలనపై ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

గార్లదిన్నె: ఆరు నెలలు పాటు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయవ్యాధిని పూర్తిగా నివారించుకోవచ్చునని పీహెచ్‌సీ డాక్టర్లు గౌతమి, దిలీప్,మంజుల తెలిపారు.ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం గార్లదిన్నె ఆశా కార్యకర్త సుబ్బమ్మను మండలంలో క్షయవ్యాధి నివారణలో కృషి చేసినందుకు సత్కరించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి నాగేశ్వరయ్య, పీహెచ్ఎన్ అరుణ, హెల్త్ సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంబరంగా హోలీ



రంగులు చల్లుకుంటున్న యువకులు

పామిడి: పట్టణంలో ఆదివారం హోలీ పండుగను సంబరంగా నిర్వహించారు. చిన్న, పెద్ద, ఆడ, మగ అన్న తారతమ్యం లేకుండా రంగులు చల్లుకున్నారు. డబ్బేదార్‌ఫిర్కా, రంగసుభేఫిర్కాల ఆధ్వర్యంలో ఎద్దుల బండ్లలో రంగు నీళ్ల డబ్బాలను ఉంచుకుని వీధుల్లో రంగులు వెదజల్లుకున్నారు.

సంక్షిప్త సమాచారం

31లోగా ఈ-ఫైలింగ్ చేయండి

తాడిపత్రి అర్బన్: తాడిపత్రి ట్రెజరీ పరిధిలోని పెన్షన్‌దారులందరూ 2021-22 సంవత్సరానికి గాను ఆదాయపరిమితి ట్యాక్స్ పరిధిలోని లేని పెన్షనర్లు తమ అదాయ వివరాలను ఈనెల 31లోపు ఈ ఫైలింగ్ చేయాలని పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సత్యప్రసాద్ ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు స్థానిక ఎస్టీఓ, పెన్షనర్ల సంఘం కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఎఫ్ఎఫ్ఆర్ మండల కమిటీ ఎంపిక

గుత్తి: పట్టణంలోని కోట వీధిలో ఉన్న రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఫైట్ ఫర్ రైట్స్ (ఎఫ్ఎఫ్ఆర్) గుత్తి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడు కేపీ రాజు సమక్షంలో కమిటీ ఎంపికయింది. కమిటీ గౌరవాధ్యక్షుడిగా బోయ శ్రీధర్(బాచి), అధ్యక్షుడిగా దాదా ఖలందర్, ఉపాధ్యక్షుడిగా వీరభద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా సుబ్బరాయుడు, కోశాధికారిగా రామాంజనేయులు, సహాయ కార్యదర్శిగా మధు, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మీదేవమ్మ, నాగేంద్ర ఎంపికయ్యారు.

మహిళకు తోపుడు బండి వితరణ

తాడిపత్రి అర్బన్: ఓ నిరుపేద మహిళ జీవనాధారం కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఓ తోపుడు బండిని వితరణ చేసింది. పట్టణానికి చెందిన చదుల్ల గోవిందమ్మ తోపుడు బండిని అద్దెకు తీసుకుని చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తుండేది. ఆమెకు తోపుడు బండిని వితరణగా అందజేయడంతో పాటు వ్యాపారం నిర్వహించుకునేందుకు రూ.18,000 అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు శ్రీహరి, కన్వీనర్ చెన్నకేశవులు, కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షులు గురప్ప, రామాంజనేయులు, నాగభూషణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

తాడిపత్రి అర్బన్: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో పట్టణ పరిసరాల్లోని రహదారుల్లో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపడుతున్నారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని ప్రధాన కూడళ్లతో పాటు పట్టణంలోకి ప్రవేశించే రహదారుల్లో అర్బన్ ఎస్ఐ గౌస్‌బాషా కేంద్ర పారామిలిటరీ బలగాలతో వాహనాల తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించిన రికార్డులు, లైసెన్సులను పరిశీలించారు.

రైల్వే పార్సిల్ ఆఫీసులో తనిఖీ

గుంతకల్లుటౌన్: సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం వన్‌టౌన్ పోలీసులు రైల్వే పార్సిల్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. ఇన్‌వాయిస్, బిల్స్ ఆధారంగా పార్సిళ్లను పరిశీలించారు. సీఐ రామసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడి మృతి

పుట్లూరు: మండలంలోని అరకటివేముల గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు పెద్ద కొండయ్య(65) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతిపై సీపీఐ పుట్లూరు, తాడిపత్రి మండల కార్యదర్శులు పెద్దయ్య, చిరంజీవి, వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షుడు రాజు తదితరులు నివాళులర్పించారు.

ద్విచక్ర వాహనాలు ఢీ: ఒకరికి గాయాలు

గుత్తి: పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో ఉన్న బ్రిడ్జి సమీపంలో ఆదివారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. ప్రమాదంలో గుత్తికి చెందిన శ్రీనివాసులు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు